గోషామహల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి



అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి, నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గోషామమల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి పలువురు అధికారులపై ఫిర్యాదు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న పలు అక్రమ కట్టడాలు, పాన్‌మండి సమీపంలో అక్రమ లేఅవుట్లకు అనుమతించిన అధికారులపై, జ్ఞాన్‌బాగ్ కాలనీలో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలపై మంత్రికి ఫిర్యాదు చేశారు. అక్రమ లేఅవుట్‌లో అనుమతులిచ్చిన ముగ్గురు అధికారులను సస్పెండ్ చేయాలని ఆనంద్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. జ్ఞాన్‌బాగ్ కాలనీలో కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉన్నతాధికారులు పర్యటించి విచారణ చేపడుతారని పేర్కొన్నారు.

ఆకట్టుకుంటున్న చిత్ర ప్రదర్శన



విజయనగర్‌కాలనీ: కళాకారుల కుంచెల నుంచి జాలువారిన చిత్ర కళాఖండాలు ఆహుతులను ఆకట్టుకుంటున్నాయి. మాసబ్‌ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో ఎంఎఫ్‌ఏ విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను శుక్రవారం ఆయన సందర్శించారు. చిత్రకారులు ఏర్పాటు చేసిన ఖళాకండాలను చూసి వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.మధుకర్, ఫైనార్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎల్ ఆనంద్‌రావు, పెయింటింగ్ విభాగాధిపతి, డాక్టర్ ప్రీతి సంయుక్త, రామ్ శ్రీధర్‌కుమార్, సుధాకర్, గుర్రం మల్లేశంలతో పాటు యూనివర్సిటీ ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ముస్లిం రోజుకు ఐదుసార్లు నమాజు చేయాలి



యౌముల్ ఖురాన్ పఠనం సభలో ఫర్హాతుల్లా ఖాన్, అంజాదుల్లా ఖాన్

చార్మినార్: జుమ్మాతుల్ విదాను పురస్కరించుకొని మజ్లిస్ బచావో తహరీఖ్ (ఎంబీటీ) పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తలాబ్ కట్టలోని మసీదులో యౌముల్ ఖురాన్ పఠనం సభ జరిగింది. పార్టీ అధ్యక్షుడు మాజీద్ ఉల్లా ఖాన్‌తో పాటు అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ అంజాదుల్లా ఖాన్ తదితరులు పాల్గొని రంజాన్ మాసం విశిష్టతని, ప్రత్యేకతను ప్రజలకు వివరించారు. ముస్లిం అయిన ప్రతి వ్యక్తి రోజుకు ఐదుసార్లు తప్పనిసరిగా నమాజు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హజరత్ మౌలానా హాఫేజ్, ముఫ్తీ గులాం దస్తగిరి అష్రఫీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి



గన్‌ఫౌండ్రీ: విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో నిత్యస్కూల్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, నిత్యస్కూల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



గోల్కొండ: నీటిని పొదుపుగా వాడుకోవాలని కార్వాన్ జాఫర్‌గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూమిపై కురిసిన ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టుకొని దానిని భూగర్భ జలంగా మార్చాలన్నారు. అంతేకాకుండా నల్లాల నుంచి నీటి వృథాను ఆపాల్సిన అవసరం ఉందన్నా రు. నీటిని భూగర్భ జలంగా మార్చుకోవడానికి తమ పాఠశాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశామన్నారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు మల్లికార్జున్, బీజేపీ సీనియర్ నాయకులు రాధాకృష్ణయాదవ్, జలమండలి అధికారి దోరబాబు, ఉపాధ్యాయులు నీరజ శరత్‌చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి



మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి



సమావేశంలో పీస్ కమిటీ మైత్రి సభ్యులు

సుల్తాన్‌బజార్: పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి అన్నారు. శుక్రవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటరియంలో శ్రీరామనవమి, రంజాన్ పండగల నేపథ్యంలో ఈస్ట్‌జోన్ పీస్ కమిటీ సభ్యులు, మైత్రి కమిటీ సభ్యులు, జీహెచ్‌ఎంసీ, విద్యుత్ శాఖ, ఆర్‌అండ్‌బీ శాఖ వాటర్ బోర్డు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రానున్న ఉగాది, రంజాన్, శ్రీరామ నవి పండుగలను ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవాలని సూచించార. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్యాలు నమ్మవద్దని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అడిషనల్ డీసీపీ నరసయ్య సూచించారు. పోలీసుల అనుమతులు లేకండా స్టేజీలు నిర్మించవద్దని సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ వివిధ డివిజన్ల ఏసీపీలు శంకర్, జైపాల్, జగన్, సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్, లాలాగూడ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు, గోషామహల్ సర్కిల్–14 ఇంజినీరింగ్ సుధాకర్, ట్రూప్‌బజార్ విద్యుత్ సబ్ డివిజన్ జి.శరిష, పుత్లీబౌలి ఏఈ ప్రణవిద్, సుల్తాన్‌బజార్ ఏఈ విశాలాక్షి, గౌలిగూడ జలమండలి మేనేజర్ బి.సందీప్, ఈస్ట్‌జోన్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌లు ఎస్‌ఐలు, ఈస్ట్‌జోన్ పీస్ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు ఫైరుద్దీన్, మహిళా సభ్యులు బాసంతికౌర్, ఆర్‌కె సత్యనారాయణ, పెద్ద ఎత్తున పీస్ కమిటీ సభ్యులు మైత్రి సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద మరమ్మతులు చేపట్టండి



జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌తో మమతా గుప్తా, సంతోష్‌గుప్తా

అబిడ్స్: ఏప్రిల్ 6న శ్రీరామ నవమి వేడుకలు, ఏప్రిల్ 12న హనుమాన్ జయంతి వేడుకలతో గోషామహల్ నియోజకవర్గంలోని అన్ని ఆలయాల వద్ద సకల ఏర్పాట్లు చేపట్టాలని గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా, సంతోష్‌గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం అబిడ్స్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో 14వ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దుబ్బాక లావణ్యతో సమావేశమై ఆమెకు మెమొరాండం అందజేశారు. అనంతరం మమతాగుప్తా, సంతోష్‌గుప్తా మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున శ్రీరామనవమి శోభాయాత్రలు, హనుమాన్ జయంతి శోభాయాత్రలు జరుగుతాయన్నారు. అన్ని ప్రాంతాల్లో ఆలయాల వద్ద వీధి దీపాల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. బేగంబజార్ ఎంజే బ్రిడ్జ్, ధూల్‌పేట, బోయిగూడ కమాన్, ఆగాపురా, సీతారాంబాగ్, మంగళ్‌హాట్ ప్రాంతాల్లో పలు వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు అవస్థలు పడుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. గోషామహల్ నియోజకర్గంలోని అన్ని ప్రాంతాల్లో వేగవంతంగా పనులు చేపడతామన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులు

విజయనగర్‌కాలనీ: అవకాశం వచ్చినప్పుడు చిన్న ఉద్యోగంలోనైన చేరి కృషి పట్టుదల, అంకిత భావంతో పనిచేస్తూ అదే సంస్థలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్మాణ ఆర్గనైజేషన్ సౌజన్యంతో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రశేఖర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఉద్యోగాలకు ధీటుగా నేడు ప్రైవేటు సంస్థలు, కంపెనీలు చక్కటి జీతభత్యాలు అందిస్తున్నాయన్నారు. ఈ జాబ్‌మేళాకు డిప్లొమా, ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు 200 మంది హాజరయ్యారు. నగరంలోని 19 పరిశ్రమలకు చెందిన హెచ్‌ఆర్ ప్రతినిధులు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి 64 మంది అభ్యర్థులను ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాపతి ఎస్.శ్రీనివాసరావు, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి ముస్లింకు ఫిత్రా తప్పనిసరి



చివరి శుక్రవారం ప్రార్థనలకు హాజరైన ముస్లింలు

గోల్కొండ: ప్రతి ముస్లింకు ఫిత్రా తప్పనిసరి అని రంజాన్ పండగ రోజు వరకు ఫిత్రాను నగదు రూపంలో గానీ, ధాన్యం రూపంలో గానీ చెల్లించవచ్చునని ఆల్ ఇండియా కీరత్ కమిటీ అధ్యక్షుడు కారీ సయ్యద్ మతీన్ అలీషా ఖాద్రీ అన్నారు. రంజాన్ మాసపు చివరి శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఆయన గోల్కొండ అస్కరీ మసీదులో జరిగిన ప్రార్థనల్లో మాట్లాడారు. ఫిత్రాతో తాము ఆచరించిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలకు అల్లాచే ఆమోదింపబడుతాయన్నారు. ఫిత్ర నగదును లేదా ఆ డబ్బుతో కొన్న ధాన్యాన్ని నిరుపేదలు, అనాథలు, దివ్యాంగులకు చెల్లించాలని ఆయన సూచించారు. జకాత్, ఫిత్రా రెండు వేర్వేరని ఆయన అన్నారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్న వారు బంగారు ఆభరణాలు, ఆస్తులు కలిగి ఉన్న వారు జకాత్ ఇవ్వాలని ఆయన అన్నారు. సాధారణ పౌరులు ఫిత్రా ఇవ్వవచ్చునని అయితే ఫిత్రా ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. పాలస్తీనలో శాంతి నెలకొల్పడానికి ప్రపంచ దేశాలన్ని ఒకే వేదికపైకి వచ్చి చర్చించాలని కారీ సయ్యద్ మతీన్ అలీషా కోరారు. ఇజ్రాయిల్ పాలస్తీనల మధ్య జరుగుతున్న యుద్ధంలో వేలాద మంది చనిపోయారని ఆయన అన్నారు. మరోవైపు యుక్రేన్, రష్యాల మధ్య కూడా యుద్ధం ఆపడానికి ప్రపంచ దేశాలన్ని చొరవ చూపాలన్నారు.

రూ. 1.72 కోట్ల ఆస్తి పన్ను వసూలు



చెక్కు అందుకుంటున్న డీసీ-9 సరిత తదితరులు

చార్మినార్: టీజీఎస్‌ఆర్టీసీ ఇమ్లీబన్ అధికారుల నుంచి మూడు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ టాక్స్‌ను పూర్తిగా వసూలు చేసినట్లు జీహెచ్‌ఎంసీ చార్మినార్ సర్కిల్–9 డిప్యూటీ కమిషనర్ సరిత తెలిపారు. శుక్రవారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ నుంచి రూ.1.72 కోట్ల చెక్కును పొందామన్నారు. తమ సర్కిల్ పరిధిలో ప్రాపర్టీ టాక్స్ వసూళ్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఏళ్ల తరబడి ప్రాపర్టీ టాక్స్ చెల్లించని యజమానులకు ఇప్పటికే నోటీసులు అందజేశామన్నారు. ఆమె జారీ చేసిన నోటీసులకు కొంత మంది వెంటనే స్పందించి బకాయిలను చెల్లిస్తున్నారన్నారు. తమ సర్కిల్ పరిధిలో రూ. 19.69 కోట్లు టార్గెట్ కాగా.. ఇప్పటి వరకు రూ.17.03 కోట్లు వసూలు చేసినట్లు ఆమె తెలిపారు. ఆస్తి పన్ను ఇంట్రెస్ట్ పైన 90 శాతం తగ్గింపు ఉన్నందున ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈనెల 31వ తేదీ ఆఖరి గడువు అని ఆమె తెలిపారు.

ఇఫ్తార్ విందులు ఐక్యతను పెంచుతాయి



కరోరా హౌజ్‌లో ఇఫ్తార్ విందులో ఏసీపీలు సయ్యద్ ఫయాజ్, మునావర్ తదితరులు

గోల్కొండ: ఇఫ్తార్ విందులు కాలనీవాసుల మధ్య ఐక్యతను పెంచుతాయని షేక్‌పేట్ డిలక్స్ కాలనీ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రజ్వీ అన్నారు. శుక్రవారం టోలిచౌకీ డిలక్స్ కాలనీలోని వీనస్ హైస్కూల్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి ఇఫ్తార్ విందులు స్థానిక యువకులు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జునైది, మజ్లిస్ నాయకులు మహ్మద్ ముస్తాఫా, సయ్యద్ వజాయద్ అలీ, హిదాయత్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో కాలనీ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

జీఎంకే బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో..

ఇఫ్తార్ విందులు సామాజిక వేడుకల లాంటివని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. శుక్రవారం జీఎంకే బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై స్థానికులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. ఏసీపీ మహ్మద్ మునావర్, గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులు, జీఎంకే మేనేజింగ్ డైరెక్టర్ గులామ్ మోహియుద్దీన్ ఖాన్, డైరెక్టర్ షకీల్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మెహిందీ స్వాధీనం

విజయనగర్‌కాలనీ: రంజాన్‌ను పురస్కరించుకొని మార్కెట్లో అమ్మడానికి సిద్ధంగా ఉంచిన నకిలీ మెహిందీని స్వాధీనం చేసుకున్న ఘటన శుక్రవారం టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎ.రాములు తెలిపిన వివరాల ప్రకారం..జిర్రా నట్రాజ్‌నగర్‌లో నివసించే యాసీన్, మోసీన్ అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ మెహిందీని తయారు చేసి కరాచి మెహిందీ పేరిట మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 27న రాత్రి సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్, టప్పాచబుత్ర పోలీసులు నట్రాజ్‌నగర్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి పట్టుకున్నారు. సుమారు 70 కార్టన్ల మెహిందీని స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మెహిందీ (విలువ) దాదాపు రూ.5 లక్షల ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి జీవిత ఖైదు

సంతోష్‌నగర్: మైనర్ బాలిక లైంగిక దాడి కేసులో నాంపల్లిలోని 12వ అడిషనల్ సెషన్స్ జడ్జి టి.అనిత జీవత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చారు. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారాన్ని అందించాలని ఆదేశించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుల్షన్ ఇక్బాల్ కాలనీకి చెందిన మైనర్ బాలికపై 2015 డిసెంబర్‌లో అదే కాలనీకి చెందిన ఆర్షద్ హుస్సేన్ (52) లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి 2021 నవంబర్ 26న చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లిలోని 12వ అడిషనల్ సెషన్స్ జడ్జి టి.అనిత తీర్పునిచ్చారు. నిందితుడికి జీవత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

నాంపల్లి కోర్టుకు మంత్రి కొండా సురేఖ

సిటీ కోర్టులు: మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు నాగార్జున దాఖలు చేసిన పరువునష్టం కేసు విచారణ శుక్రవారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు (స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్) లో జరిగింది. ఈ విచారణకు మంత్రి కొండా సురేఖ హాజరై పూచీకత్తులను కోర్టులో అందజేశారు. పిటిషనర్ పిటిషనర్ నాగార్జున గైర్హాజరు కాగా అతని తరుపు న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. ఈ కేసులో మంత్రి కొండా సురేఖ వ్యక్తిగత బాండ్ తోపాటు రూ.10 వేలు పూచీకత్తు కోర్టులో దాఖలు చేయాలని కోర్టు గతంలో సూచించింది. దీంతో ఈ విచారణలో ఆమె నేరుగా కోర్టుకు హాజరై వ్యక్తిగత బాండ్‌తోపాటు రూ.10 వేల పూచీకత్తును తమ న్యాయవాది సమక్షంలో కోర్టులో దాఖలు చేశారు. దీంతో తదుపరి విచారణను వచ్చేనెలకు వాయిదా వేస్తున్నట్లు ప్రజాప్రతినిధుల కోర్టు సూచించింది.

ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు కొట్టివేత

సిటీ కోర్టు: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మంగళ్‌హాట్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేస్తున్నట్లు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసు విచారణకు ఆయన వ్యక్తిగతంగా హాజరయ్యారు. గత ఎన్నికల్లో చేపట్టిన ప్రచార ర్యాలీల సందర్భంగా సిటీలో ట్రాఫిక్‌కు అంతారయం జరిగిందని, అంతేకాకుండా సోషల్ మీడియాలో తప్పుడు స్పీచ్‌లు ఇచ్చారని ఆయనపై మంగళ్‌హాట్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 153, 295, 504 రెడ్‌విత్ సెక్షన్ 511 కింద కేసు నమోదు చేశారు. అయితే గత విచారణ రాజాసింగ్ తరుపు న్యాయవాది కరుణ సాగర్ వాదనలు వినిపిస్తూ రాజాసింగ్ ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని, ఎవరిని ఉద్దేశించి కూడా ఆయన ఎలాంటి తప్పుడు మాటలు మాట్లాడకుండానే పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. పోలీసుల తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాస్ వాదనలు వినిపించారు. రాజాసింగ్ తరపు న్యాయవాది వాదనలు ఏకీభవిస్తూ ఈ కేసును కొట్టివేస్తున్నట్లు ప్రజాప్రతినిధుల కోర్టు జడ్జి శ్రీదేవి శుక్రవారం ఉత్తుర్వులు జారీ చేశారు.

ఘనంగా 'కచ్ఛపి స్వరఝురి' ఆవిర్భావ దినోత్సవం



వేడుకలను ప్రారంభిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి శివ నారాయణ

నాంపల్లి: కచ్ఛపి స్వరఝురి సాంస్కృతిక సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలను గురువారం రాత్రి నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి శివ నారాయణ హాజరై ప్రారంభించారు. విశిష్ట అతిథిగా చిత్తూరు జి ల్లా ఐజీ ప్రమోద్ కుమార్, గౌరవ అతిథిగా జీఎస్టీ విశ్రాంత కమిషనర్ జి.లక్ష్మీనారాయణ, జీఎస్టీ అదన పు కమిషనర్ వి.హర్షవర్ధన్ హాజరై ప్రసంగించారు. కచ్ఛపి స్వరఝురి సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రామారావు, సంస్థ అధ్యక్షురాలు కె.వి.రమణి, కార్యనిర్వాహకురాలు వేటూరి రమాదేవి పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలి



ఉమా మహేందర్‌ను సన్మానిస్తున్న జియాగూడ నూతన కార్యదర్శి

జియాగూడ: బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలని గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉమా మహేందర్ అన్నారు. ఈ మేరకు జియాగూడ డబుల్‌బెడ్‌రూమ్ అంబేడ్కర్ భవన్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జగదీష్‌యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జియాగూడ డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం సభ్యులు ఉమా మహేందర్‌ను ఘనంగాగా సన్మానించారు. అనంతరం కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి అమర్‌సింగ్ మాట్లాడుతూ..రాబోయే కార్పొరేషన్, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దర్పల్లి నర్సిములు, అసెంబ్లీ కో కన్వీనర్ శివకుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, ఆకుల సుదర్శన్, ఓబీసీ అధ్యక్షుడు జిల్లెల వెంకటేష్ యాదవ్, మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సందీప్‌సాగర్, ప్రణయ్ కుమార్, ప్రేమ్‌కుమార్, అశోక్, శివాజీ, తులసీ దాస్, భాస్కర్ గుప్తా పాల్గొన్నారు.

'శ్రీ లోకనాథ రామాయణం' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

గన్‌ఫౌండ్రీ: భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్, వివేకానంద సేవా సమితి, అశ్విని చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ప్రిన్సిపాల్ మామిళ్ల రంగయ్య రచించిన 'శ్రీ లోకనాథ రామాయణం' పుస్తకావిష్కరణ సభ శుక్రవారం సత్సంగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వివిధ అంశాలపై రచయిత రచన ఎంతో బాగుందని కొనియాడారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి చైర్మన్ సీహెచ్.హన్మంతరావు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీ శంకర్, సాహితీవేత్త, సూర్యనారాయణ మూర్తి, నిర్వాహకులు సాధన నర్సింహాచార్య, అశ్విని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాజేష్ కుమార్ తదితరులు

చార్మినార్: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులకు వెంటనే కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెంటనే మంజూరు చేయాలని బహదూర్‌పురా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం బహదూర్‌పురా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తన దృష్టికి రావడంతో జాప్యం లేకుండా వెంటనే మంజూరు చేయాలని తహసీల్దార్‌ను కోరామన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ..ఇప్పటి వరకు 4000 దరఖాస్తులు వచ్చాయని అందులో 2,500 దరఖాస్తులు పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు కన్నయ లాల్, ఆబేద్ అలీ తదితరులున్నారు.

సామాజిక సేవతో నాయకత్వ లక్షణాలు

గోల్కొండ: సామాజిక సేవతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని రాయల్ టింబర్స్ మేనేజర్ మహ్మద్ షహబాజ్ అన్నారు. తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ పేరుతో 15 ఏళ్లుగా నిరుపేదలకు సేవలు అందిస్తున్న మహ్మద్ నజీబ్‌ను శుక్రవారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహ్మద్ నజీబ్ సేవా కార్యక్రమాలతో ఎందరో యువకులు ముందుకు వచ్చి సేవా సంస్థలు ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ విషయమన్నారు. మునుముందు కూడా నజీబ్ సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. అబీబ్, అబ్దుల్ బారీ, మహ్మద్ ఫహాద్ తదితరులున్నారు.

LOST

I, NITIN GHADGE S/o Late SURESH GHADGE, R/o H.No.1-2-234/C, Maaher Apts, New SBH Colony, Domalguda, Hyderabad-500029. I lost my handbag at Feelkhana, Begumbazar which contained my Passport bearing No. M5378373 & 10th, Intermediate and Degree Educational Certificates, while I was going to my house from Highcourt on 17-03-2025.

If anybody found please Contact. **Ph: 9866872702**

ప్రశాంతంగా అల్‌విదా జుమ్మా ప్రార్థనలు



సామూహిక ప్రార్థనల్లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

శాలిబండ: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మక్కా మసీదులో చివరి శుక్రవారం అల్‌విదా జుమ్మా సందర్భంగా సామూహిక ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సామూహిక ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, కార్పొరేటర్లు తదితరులు వక్ఫ్ బిల్లును నిరసిస్తూ నల్ల రిబ్బన్‌ను ధరించారు. మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో జరగాల్సిన యౌముల్ ఖురాన్ సభను ఎన్నికల కోడ్ సందర్భంగా నిర్వహించలేదు.

మీరాలంమండిలో ఉగాది పూజలు షురూ



పూజలు నిర్వహిస్తున్న గాజుల అంజయ్య

చార్మినార్: మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో శుక్రవారం ఉగాది ప్రత్యేక వేడుకలు షురూ అయ్యాయి. ప్రతి ఏటా ఉగాది పర్వదినానికి ముందు జరిగే ఈ వేడుకల్లో స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల సందర్భంగా భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కాగా మొదట ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య పూజలు నిర్వహించారు.

నాటక రంగంలో కొత్త తరం రావాలి



నరహరిరాజుకు నాటక రంగ సేవా పురస్కారాన్ని అందజేస్తున్న పలువురు ప్రముఖులు

గన్‌ఫౌండ్రీ: రంగస్థల నాటక కళ అన్ని తరాలకు పదిలంగా ఉండాలని..ఈ రంగంలో కొత్త తరం రావాలని ఇందుకోసం సీనియర్ కళాకారులు, నాటక సమాజాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమి మాజీ అధ్యక్షుడు బి.శివకుమార్, మాట్లాడుతూ..నాటక సమాజాలను ఐక్యం చేస్తూ భవిష్యత్ తరాలకు నాటక కళను అందించేందుకు నాటక సమాజాల సమాఖ్య చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో నాటకోత్సవాలను నిర్వహించాలని కోరారు. అనంతరం నాటకరంగంలో సేవలందిస్తున్న పలువురికి పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు తడక మళ్ల రాంచందర్‌రావు, అధ్యక్షుడు ఆకుల సదానందం, సోమ అంజిరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9989616273